ప్రజాశక్తి

ఆదివారం 13 నవంబర్ 2022 8 పేజీలు





ఎన్‌టిఆర్ కృష్ణా

14 నుండి గ్రంథాలయ వారోత్సవాలు




వారోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న శేషగిరిరావు

ప్రజాశక్తి-విజయవాడ: గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేయడం, నేటి తరాలను గ్రంథాలయాలకు సన్నిహితం చేయడమే ధ్యేయంగా, రాష్ట్రవ్యాప్తంగా 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుండి 20 వరకు రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోందని ఎపి గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తెలిపారు. స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రంథాలయ వ్యవస్థ ఫరిడవిల్లాలనే ఆలోచనతో కాలానుగుణంగా డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చామన్నారు. విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈ నెల 14న సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు బొత్స సత్యనారాయణ, తానేటి వనిత, జోగి రమేష్, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో ప్రారంభోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. గ్రంథాలయాల ప్రాధాన్యత తెలిసేలా, సామాజిక స్పృహని, విద్య ప్రాధాన్యతను ప్రపంచానికి చాటేవిధంగా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి కష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ టి. జమలపూర్ణమ్మ మాట్లాడుతూ.. 13 జిల్లాల చైర్మన్ లు, చైర్ పర్సన్ లుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జరుగుతున్న మొదటి జాతీయ వారోత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ప్రభుత్వ పౌర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఎం.ఆర్. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. సాంస్కతిక కార్యక్రమాలు, దిశ చట్టంపై అవగాహన కార్యక్రమాలతో ఈ వారోత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహిస్తామన్నారు. యావత్ దేశమంతటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన చరిత్ర గంథాలయాలకు ఉందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో గ్రంథాలయాను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఈ వారోత్సవాలను ఒక అవకాశంగా వినియోగించుకుంటామని ప్రసన్న కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పౌర గ్రంథాలయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ షేక్ పీర్ అహ్మద్, కష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ వి. రవికుమార్ పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి నిరీక్షణ

• రోడ్డెక్కిన విమానాశ్రయ నిర్వాశితులు • ప్రభుత్వ వైఖరిపై మండిపాటు

ప్రజాశక్తి-గన్నవరం: విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు కోల్పోయిన నిర్వాశితుల గోడు ప్రభుత్వానికి పట్టడం లేదు. ఏళ్ల తరబడి ఇంటి అద్దెలు పెండింగ్ పెట్టారు. ప్రత్యామ్నాయంగా కేటాయించిన ఇళ్ల స్థలాల్లో కనీసమైన సదుపాయాలు కల్పించడం లేదు. ఇల్లు కట్టుకునేందుకు ఒక్కొక్కరికి రూ.9 లక్షలు ఇస్తామని చెప్పిన మాట అమలు కావడం లేదు. మూడేళ్లుగా ఎదురు చూసి తప్పని పరిస్థితుల్లో రోడ్డు ఎక్కారు నిర్వాశితులు. ప్రభుత్వం దిగిచ్చే వరకూ పోరాటాన్ని ఆపేది లేదని స్పష్టం చేస్తున్నారు. వీరి పోరాటానికి సిపిఎం, సిపిఐ, జనసేన పార్టీలు అండగా నిలిచాయి. ఎమ్మెల్యే వంశీ నిర్వాశితుల సమస్యను నెలరోజుల్లో పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. నిర్వాశితులు ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధమయ్యారు. గన్నవరం మండలం లోని విమానాశ్రయ విస్తరణలో భాగంగా 2014 సంవత్సరంలో బుద్ధవరం గ్రామపంచాయతీ పరిధిలోని దావాజీగూడెం, రాజీవ్ కాలనీ దళితవాడతో పాటు అల్లాపురం ఏరియాలో 246 మంది ఇళ్ల స్థలాలు కోల్పోయారు. అందుకు గాను ప్రభుత్వం వారు ఇల్లు కోల్పోయిన వారికి చిన్న అవుటపల్లి రెవిన్యూ ఏరియాలో భూమిని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో 50 ఎకరాలు సేకరించారు. ఈ భూమిలో ఇళ్లు కోల్పోయిన వారికి గాను 5 సెంట్లు కేటాయించారు. కానీ ఇంత వరకు స్థలం అప్పగించలేదు. రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని చెప్పినా పెండింగ్లో పడింది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ భూముల్లో సిమెంట్ రోడ్లు వేసి సరిపెట్టారు. మంచినీరు కరెంటు అంతర్గత రోడ్ల అభివద్ధి వంటి పనులు గాలికి వదిలేశారు. దీంతో నిర్వాశితులు తీవ్ర అసంతప్తికి లోనవుతున్నారు. ఇల్లు కోల్పోయిన అద్దె ఎలవెన్సు 54 నెలలు చెల్లించాల్సి ఉండగా, 15 నెలలు చెల్లించి, 39 నెలలు పెండింగ్ పెట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిర్వాశితుల సమస్య పరిష్కరించాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారు.



ఎమ్మెల్యే వంశీకి వినతిపత్రం అందజేస్తున్న విమానాశ్రయ భూముల నిర్వాశితులు

విమానాశ్రయ బాధితుల దీక్షలు

విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వాశితులు బుధవారం నుంచి దీక్షలు చేపట్టారు. సిపిఐ జిల్లా నాయకులు పెద్దు వాసుదేవరావు, (మిగతా 6లో)

ప్రభుత్వ విధానాలతో ప్రజలపై భారాలు

పోరుబాటలో సిపిఎం
ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న విధానాలతో ప్రజలపై భారాలు పడుతున్నాయని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఈ నెల 24వ తేదీ వరకు కొండపల్లిలో నిర్వహించనున్న సిపిఎం పోరుబాటలో భాగంగా శనివారం కొత్తగేటు సత్తెమ్మ తల్లి గుడి బజార్ నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు మూడు రోజులకు ఒకసారి మంచినీళ్లు వచ్చే పరిస్థితి ఉందని, పైపులు పగిలితే వారం పాటు నీళ్లు రాక ఇబ్బందులు పడాల్సిందేనని స్థానికులు తెలిపారు. పన్నుల భారాలు పెరిగాయని, ఇంటి పన్ను కట్టలేకపోతున్నామని వాపోయారు.



కొండపల్లిలో ప్రారంభమైన పోరుబాట

రోడ్డు అధ్వానంగా తయారయ్యాయని తెలిపారు. అర్హులకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా డివి కృష్ణ మాట్లాడుతూ నిత్యావసర ధరలు, కుటుంబ ఖర్చులు పెరిగాయని, ఆ విధంగా జీతాలు పెరగకపోవడంతో ప్రజలు అప్పుల పాలు కావాల్సి వస్తుందన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీల ఆధిపత్యం వల్ల కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుబడిందన్నారు. కొండపల్లి మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగి సంవత్సరం కావస్తున్నా కోర్టు లిటిగేషన్ పేరుతో నేటికీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలన్నారు. ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయిని అందిస్తానని ఎన్నికల వాగ్దానం చేసిన అధికార పార్టీ నేడు మంచినీటిని రోజూ అందించలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. పంచాయతీగా ఉన్నప్పుడు రూ.300 వచ్చే ఇంటి పన్ను నేడు వెయ్యి రూపాయలు దాటిందని, ప్రజలు ఎక్కడి నుంచి తెచ్చి కడతారని ప్రశ్నించారు. ఇండస్ట్రియల్ ఏరియా కాలుష్యంతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, సామాజిక బాధ్యతగా ఆయా పరిశ్రమల యాజమాన్యాలు కనీసం వైద్య (మిగతా 6లో)

అభివృద్ధికి దూరంగా జగనన్న కాలనీలు

వార్త 5లో

విజయవాడను సుందరంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

వార్త 6లో



బందరులో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

మోడీ గో బ్యాక్

ప్రధాన మోడీ రెండు రోజుల విశాఖ పర్యటనను వ్యతిరేకిస్తూ కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాలో సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శనివారం పలుచోట్ల నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలు గురించి విశాఖ సభలో మోడీ మాట్లాడకపోవడం తెలుగువారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం 637 రోజులుగా ఆందోళన చేస్తున్న ఉద్యోగ కార్మికులను అరెస్టు చెయ్యడం, శిబిరం ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు.

...వార్తలు లోపలిపేజీల్లో



విజయవాడ లెనిన్‌సెంటర్‌లో నిరసన తెలుపుతున్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

బావి వివాదంలో ఘర్షణ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం: మండల పరిధిలోని బూరుగగూడెం పాత మాలపల్లిలో పాడుబడ్డ బావి వివాదంపై ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఐదుగురికి గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారము నల్లపు బాలకోటేశ్వరావు ఇంటి వైపు వెళ్లే మార్గమధ్యలో సుమారు 60 సంవత్సరాల నుంచి ఉన్న పాడుబడ్డ బావిని పూడ్చాడు. దీంతో గ్రామస్తులు కొంతమేర వెలికి తీసి చుట్టూ ప్రహరీ నిర్మించారు. దీంతో ఆగ్రహించిన బాల కోటేశ్వరరావు, బావిని తిరిగి తవ్విన వారికి కోర్టు ద్వారా నోటీసులు ఇప్పించారు. కోర్టు ద్వారా తమకు నోటీసులు ఇచ్చారన్న నేపథ్యంతో బాల కోటేశ్వరావుకు, గ్రామస్తుల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా పోలీసులు సర్ది చెప్పారు. శనివారం బాలకోటేశ్వరావు కుటుంబ సభ్యులతో పాటు, విజయవాడ చెందిన మరో ఎనిమది మంది సహకారంతో బావిని పూడ్చి వేస్తున్న క్రమంలో గ్రామస్తులు జోక్యం చేసుకొని బావిని పూడ్చొద్దంటూ నిలదీశారు. ఈ క్రమంలో ఘర్షణలో ఐదుగురికి గాయాలయ్యాయి. ఒకరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం విజయవాడ ఆసుపత్రికి తరలించారు.

హత్య కేసులో ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి-భవానీపురం: రౌడీషీటర్ రమేష్ హత్య కేసును పోలీసులు చేధించారు. శనివారం నిందితులను భవానీపురం పున్నమిఘాట్ ఏరియాలో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. వెస్ట్ జోన్ ఏసిపి కె.హనుమంతరావు, సిఐ ఎం.డి.ఉమర్ శనివారం భవానిపురం పోలీసు స్టేషనులో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాదుతూ హతుడు రమేష్ ప్రవీణ్ తల్లిని అసభ్య కరమైన రీతిలో తిట్టాడు. ఈ క్రమంలో ప్రవీణ్, అతని స్నేహితులు రమేష్‌ను తీవ్రంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రమేష్ మృతదేహాన్ని రెండు రోజుల పాటు ప్రవీణ్ తన ఇంటిలోనే ఉంచాడు. 10న రమేష్ తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు శనివారం అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ కేసులో గుంటూరు ప్రవీణ్, గంటా సాయి కిరణ్ రెడ్డి, సుంకర గౌతమ్, యర్రాస్వామి సువర్ణ రాజు, కొమ్ము జోసెఫ్‌లను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

రూ.27 కోట్లతో భవన నిర్మాణాలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ప్రస్తుత ప్రభుత్వ హయాంలో వివిధ రకాల ప్రభుత్వ భవనాల నిర్మాణానికి 27 కోట్ల పైచిలుకు ఖర్చు చేస్తున్నట్లు గంపలగూడెం మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ రేగళ్ల పూర్ణచంద్రరావు పేర్కొన్నారు.ఇటీవల మండల పరిషత్లో గల ఇంజనీరింగ్ కార్యాలయంలో పూర్ణచంద్రరావు ప్రజాశక్తితో పలు అభివద్ధి పనులపై మాట్లాడారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాలు 21 మంజూరు కాగా, 18 నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు. 21 సచివాలయాలు మంజూరు కాగా, గొల్లపూడి, కనుమూరు, గోసవీడు గ్రామాల్లో భవనాల ప్రారంభం పూర్తికాగా,17 నిర్మాణ దశలో ఉన్నట్లు తెలిపారు. మండలంలోని మొత్తం 20 ఆరోగ్య కేంద్రాలు మంజూరు కాగా గొల్లపూడి, కనుమూరు గ్రామాల్లో పూర్తి అయ్యి ప్రారంభించినట్లు తెలిపారు. చింతలనర్వ, పెద్దకొమెర గ్రామాల్లో పనులు ప్రారంభం కానున్నాయని, ఊటుకూరు, గంపలగూడెంలో ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నందున అక్కడి హెల్త్ సెంటర్లను క్యాన్సిల్ చేసినట్లు తెలిపారు. మండలానికి 14 పాలకేంద్ర భవనాలకు రెండు కోట్ల 46 లక్షలు మంజూరైనట్లు తెలుపుతూ, వీటి భవన నిర్మాణ పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. 21 రైతు భరోసా కేంద్రాలకు గాను 4 కోట్ల 57 లక్షలు, 20 సచివాలయాలకు గాను ఎనిమిది కోట్ల 40 లక్షలు, 20 హెల్త్ సెంటర్లకు గాను 3కోట్ల 50 లక్షల రూపాయలు మంజూరైనట్లు వివరించారు.

ఉచిత రక్త పరీక్షలు

ప్రజాశక్తి -తిరువూరు : నవంబర్ 14 డయాబెటీస్ డే సందర్భంగా తిరువూరు అమరావతి ఆసుపత్రిలో షుగర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి చైర్మన్ కోనేరు వెంకటకష్ణన్ తెలిపారు.14 నుండి 30వ తేదీ వరకు నిర్వ హించే టెస్టులు డాక్టర్ కోనేరు కావ్య పర్యవేక్షణలో షుగర్ వ్యాధి గ్రస్తులకు పాస్టింగ్, పోస్టింగ్ పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇవ్వను న్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల కు ఆసుపత్రికి వచ్చి పాస్టింగ్ టెస్టు చేయించుకోవాలని చైర్మన్ వెల్లడించా రు. వివరాలకు 9390225179, 7901096699 నెంబరకు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని షుగర్ వ్యా ధిగ్రస్తులు ఉపయోగించు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ సుప్రజ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ చిల్లకల్లు ప్రాజెక్టు మహాసభ శనివారం కామ్రేడ్ టి. మధు కుమార్ అధ్యక్షత పట్టణంలోని సిఐటియు భవన్‌లో శనివారం జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పెన్షన్ తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గ్రేట్ టు సూపర్వైజర్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని బకాయి ఉన్న మెనూ చార్జీలు వెంటనే ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెనూ చార్జీలు ఒక నెల అడ్వాన్సుగా ఇస్తామని ప్రకటించిందని, కానీ నాలుగు నెలలు అవుతున్న ఇంతవరకు మెనూ చార్జీలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు అమలు చేయాలన్నారు. గ్యాస్ ధర 1200 రూపాయల అయిందని, ఈ గ్యాస్ బండ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. 2017 నుండి టిఎ, డిఎ బిల్లులు ఇవ్వట్లేదని వెంటనే డిఏ డిఏ బిల్లులు విడుదల చేయాలన్నారు. నాలుగు నెలలుగా మెనూ చార్జీలు ఇవ్వలేదని, 12వ తారీకు వచ్చిన అక్టోబర్ నెల జీతం ఇంకా ఇవ్వలేదని వెంటనే వేతనాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శిగా అంజమ్మ, టి మధుకుమారి, గౌరవ అధ్యక్షులుగా షేక్ గౌస్ మియా, 9 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ రామనాథం, అంగన్వాడీ వర్కర్లు, వెల్ఫేర్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ మహాత్మాగాంధీ హరిజన హైస్కూల్‌లో శనివారం రాత్రి 1979-80 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. వివిధ హోదాలలో ఉన్న పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకుని బాల్యంలో మధురాను భూతులను ఒకరినొకరు నెమర వేసుకున్నారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ సీతాభాయమ్మ చేతుల మీదుగా పూర్వ విద్యార్థులు బహుకరించిన ఆర్‌ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించారు. పూర్వ విద్యార్థి శంకరశెట్టి బాచీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రిటైర్డు ఉపాధ్యాయులు లూకాపతి, బి. వెంకటేశ్వరరావు, వీరయ్య, మైఖేల్, అన్నమ్మ , ధర్మారావు, వెంకటేశ్వర రావులను సన్మానం చేసి సత్కరించారు.పూర్వ విద్యార్థులు రమేష్, నంద్రు శ్రీరాంమూర్తి, గోపు నరేంద్ర,లీల, ప్రసాద్, బాబురావు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేటలోని చిల్లకల్లు ఐటిఐ కాలేజీ సమీపంలో డబల్ రోడ్డు విస్తరణ పనులను శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను శనివారం పరిశీలిం చారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చెయ్యాలన్నారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతున్న దష్ట్యా ప్రజలకు సువిశాలమైన డబల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-వత్సవాయి : మండలంలోని చిట్యాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం అమ్మిరెడ్డి, పుల్లారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మారెళ్ళ పుల్లారెడ్డి అండ్ బ్రదర్స్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శంకరా కంటి ఆసుపత్రి వారు ఈ శిబిరంలో పరీక్షలు చేస్తారని, కంటికి సంబంధించిన వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారు, ఆధార్ కార్డ్ తీసుకుని చిట్యాల సచివాలయంకి తీసుకొని రావాలని కోరారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నియామకపత్రం అందజేత

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మైలవరం నియోజకవర్గ రాధా - రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులుగా రెడ్డి గూడెం మండలం, రెడ్డి కుంట గ్రామానికి చెందిన ఆకుల సూర్యకిరణ్ ను ఎంపిక చేస్తూ ట్రస్ట్ అధ్యక్షులు పూర్ణచంద్రరావు నియామక పత్రాన్ని అందజేశారు. రంగా-రాధా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సూర్యకిరణ్ లో ఉన్న సేవ గుణాన్ని గుర్తించి రాధా - రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్టు మైలవరం నియోజకవర్గం అధ్యక్షునిగా నియమించడం జరిగిందని తెలిపారు.

స్వర్గపురిలో వైకుంఠ రథశాల నిర్మాణం

ప్రజాశక్తి కంచికచర్ల

కంచికచర్ల స్వర్గపురిలో వైకుంఠ రథాన్ని ఉంచడానికి కావాల్సిన భవనాన్ని దాతలు సమకూర్చినట్లు స్వర్గపురి అధ్యక్షుడు పెద్దినీడి కోటేశ్వరరావు తెలిపారు. వేమా రామసుబ్బా రావు కుమారుడు వేమా అనంత శ్రీనివాస్ తన తండ్రి జ్ఞాపకార్ధం సుమారు నాలుగు లక్షల రూపాయలు వెచ్చించి వైకుంఠ రథ భవనాన్ని నిర్మించారని విశ్రాంత ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు సానెరామోహనరావు అన్నారు. శనివారం భవన్నాన్ని స్వర్గపురి అధ్యక్షుడు పెద్దినీడి కోటేశ్వరరావుకు అప్పగించినట్లు ఆయన అన్నారు. దాతల సహకారంతో స్వర్గపురికి అన్ని వసతులు సమకూరుతున్నాయని పెద్దినీడి కోటేశ్వరరావు అన్నారు.

జగనన్న కాలనీల్లో పరిశీలన

ప్రజాశక్తి కంచికచర్ల

జగనన్న ఇళ్ల పథకంపై జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం సోషల్ ఆడిట్ నిర్వహించారు. అందులో భాగంగా పట్టణంలోని నాగేంద్ర స్వామి దేవాలయ సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ లేఔట్ ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. ఇంటి నిర్మాణం కోసం లబ్ధిదారులు పడుతున్న కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ నేత పూజారి రాజేష్ మాట్లాడుతూ నవరత్నాల పేరుతో నవ మోసాలకు ప్రభుత్వం పాల్పడుతుందని అన్నారు. లబ్ధిదారులకు తామే ఇంటి నిర్మాణం చేసి అందజేస్తామని గొప్పలకు పోయిన ప్రభుత్వం సుమారు 700 మందికి పైగా లబ్ధిదారుల కోసం రహదారి సరిగ్గా లేని, మంచినీటి సదుపాయం లేని పట్టణానికి దూరంగా రవాణా సదుపాయం ఏమాత్రం లేని ప్రాంతాన్ని ఇంటి నిర్మాణాల కోసం ఎంచుకోవడం సరైన చర్య కాదని తెలిపారు. ఎక్కువ సంఖ్యలో లబ్ధిదారులు అసలు నిర్మాణాలు చేపట్టలేకపోయారని కొందరు నిర్మాణాలు చేపట్టినప్పటికీ గహ నిర్మాణ భారం మోయలేక మధ్యలో ఆపివేశారని అన్నారు. అలాగే పరిటాల గ్రామ శివారు చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ లేఅవుట్ ను ఆ పార్టీ నాయకులు దేవి రెడ్డి అజయ్ బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు పెద్దినేడి హరిబాబు, కొటారు దేవేంద్ర, పుప్పాల వేణుగోపాల్, కుర్రా నాని,తేజా తదితరులు పాల్గొన్నారు.

వాలంటరీ వ్యవస్థతో ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

పట్టణంలోని 6వ సచివాలయం 16వ వార్డు చెరువు బజార్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంతింటికి వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సాధక బాధకాలను శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన ప్రవేశపెట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని వాలంటరీ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకే అందజేస్తున్నారని అన్నారు.కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ (బాజి), అనుబంధ విభాగాల అధ్యక్షులు ముసిని రాజ్యలక్ష్మి, గుంజా లక్ష్మణ్, షేక్ మొహిద్దిన్, బద్దునాయక్ పాల్గొన్నారు.

రోడ్డు పక్కనే చెత్తాచెదారం



ప్రజాశక్తి కంచికచర్ల : కంచికచర్ల నుండి గొట్టుముక్కల రోడ్డు లో ధనలక్ష్మీ కాలనీ ఎదురుగా రోడ్డు పక్కన చెత్త,పెండకుప్పలు వేయటంతో నడిరోడ్డుపై రాపోకలకు అడ్డుగా ఉండటంతోపాటు దుర్వాసన వెదజలుతుందని ప్రజలు , వాహనదారులు వాపోతున్నారు. గొట్టుముక్కల గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్డు పక్కన చెత్త కుప్పలు అడ్డదిడ్డంగా వేస్తున్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం ఈ రోడ్డు గుండా వందలాది మంది ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ధనలక్ష్మి కాలనీ సమీపంలోకి రాగానే రోడ్డు పక్కన చెత్తకుప్పలు,పక్కనే రోడ్డుమార్జిన్ ను బహిర్భూమిగా వాడుతున్నందున తీవ్ర ధుర్వాసనతో ముక్కు మూసుకొని వెళ్ళాల్సి వస్తుందని జనం అంటున్నారు., చెత్తా చెదారం వల్ల వచ్చే దుర్వాసనకు అంటురోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి గొట్టుముక్కల రోడ్డు లో ధనలక్ష్మి కాలనీ సమీపం రోడ్డు పక్కన వేసి.న చెత్తా చెదారం, పెంట కుప్పలు తొలగించి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మబోమని ప్రకటన చేయాలి

- సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు



బంటుమిల్లిలో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై నరసింహారావు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)
రాష్ట్రానికి ప్రత్యేక హోదా కేటాయించి, విభజన హామీలను అమలు చేయా లని సిపిఎం కృష్ణా జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి తీరని అన్యాయం చేసిన ప్రధాని మోడీ గో బ్యాక్ అనే నినాదంతో స్థానిక రేవతి సెంటర్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో పోరాట వీరులు త్యాగ ఫలితం, 32 మంది జీవితాలు త్యాగాల ఫలితంగా ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడిన విశాఖ ఉక్కుని ప్రైవేటు వ్యక్తులకు ధారాధత్వం చేస్తున్నా మోడీ తన విధానాన్ని వెనక్కి తీసుకొని ప్రభుత్వ హయాంలోనే ఉక్కు కర్మా గాని నడిపించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానంలో ముందుకెళుతున్న తరుణంలో రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నించకుండా మోకరిల్లే పరిస్థితిని విడానాడి కలిసికట్టుగా విశాఖ ఉక్కుని ప్రభుత్వ రంగంలో కొనసాగే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ నగర కార్యదర్శి బూర.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ విశాఖ ఉక్కుని ప్రభుత్వ హయాంలోనే ఉంచాలని 638 రోజులుగా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులను పోలీసులు కార్మికుల అరెస్ట్ చేయటం అన్యాయమని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు ఎం.రామారావు, సిపిఐ మచిలీపట్నం కార్యదర్శిలింగం. పీలీప్, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, సిహెచ్ జయరావు, ఎండీ యునస్,, ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి కిషోర్ కుమార్, సిపిఐ నాయకులు వై ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బంటుమిల్లి : సిపిఎం ఆధ్వర్యంలో బంటిమిల్లిలో లక్ష్మీపురం సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం కష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వై నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తానని ఐదేళ్ల కాదు పదేళ్ల ఇస్తామని చెప్పిన ఈ బిజెపి పెద్దలు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని ముక్కలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మండల కమిటీ సభ్యులు లంకదాసుల అజయ్ గోష్ నాగేశెట్టి కష్ణ పొదిలి వెంకన్న బొడ్డు నాగరాజు చంద్రశేఖర్ వంగల రాజు ఈద ప్రకాష్ రావు కాగిత రాఘవ గౌరిశెట్టి వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గన్నవరం : ప్రధాని మోదీ విధానాలతో దేశం సర్వ నాశనం అవుతోందని వామపక్షాల నాయకులు ధ్వజమెత్తారు. శనివారం వామపక్షాల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి తీరని అన్యాయం చేసిన ప్రధాని మోడీ గో బ్యాక్ అనే నినాదంతో స్థానిక ఎన్టీఆర్ బొమ్మ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు పెద్ద వాసుదేవరావు మాట్లాడారు. విశాఖ ఉక్కుని ప్రభుత్వ రంగంలో కొనసాగే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

కంకిపాడు: రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయడమే కాకుండా, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చేస్తున్న దేశ ప్రధాని మోడీ రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని కార్మిక, ప్రజా సంఘాల నాయకులు ఎద్దేవా చేశారు. విశాఖతో పాటుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పర్యటన వివిధ అభివద్ధి పనుల పేరిట వచ్చిన సందర్భంగా వామపక్ష పార్టీల ఆందోళనలో భాగంగా పెనమలూరు నియోజక ర్గ సీపీఐ సీపీఎం కమిటీల అధ్వర్యంలో శనివారం స్థానిక స్థానిక బస్టాండ్ కూడలి వద్ద ధర్నా నిర్వహించారు. కేంద్ర బిజెపి నిరంకుశ విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం సీపీఐ కష్ణాజిల్లా సహాయ కార్యదర్శి తాటిపర్తి తాతయ్య, సీపీఎం కమిటీ నాయకులు పంచకర్ల రంగారావు లు మాట్లాడుతూ గడచిన ఎనిమిదేళ్లలో విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేట్ పరం, అమరావతి రాజధాని అలాగే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం, రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న హామీలు, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పించడంలో అనులులో మోడీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, తాడిగడప మునిసిపల్ కన్వీనర్ మోతు కూరి అరుణకుమార్, సిఐటియు నాయకులు చిక్కవరపు వెంకట రెడ్డి, సీపీఐ నాయకులు మిక్కిలినేని రాధా కష్ణారావు, పాశం రవి కుమార్, పోతురాజు నాగేశ్వరరావు, పితా నాగేశ్వరరావు, జుజ్జవరపు రవి, పి దుర్గాప్రసాద్,మొహమ్మద్ ఆసిఫ్, మోజేస్ వి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. నిరసన కార్యక్రమం తెలిపిన సీపీఎం కమిటీ సభ్యులు తాడంకి నరేష్ ను ముందస్తు పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్ర కార్మికులకు అన్యాయం చేస్తున్న ప్రధాని మోడీ గో బ్యాక్ అంటూ గుడ్లవల్లేరులో శనివారం భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారులు భవన నిర్మాణ కార్మికులు మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల బాధ్యులు బివి శ్రీనివాసరావు, కార్మిక సంఘం అధ్యక్షులు బొగ్గవరపు కోటేశ్వరరావు, అలిగి రామకృష్ణ, పి.కోటేశ్వరరావు, రావాడ గోపాల్, గార్ల చిన్ని, పంతగాని సుదర్శన్, ఏ రాంబాబు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెనమలూరు : వామపక్షాల ఆధ్వర్యంలో పోరంకి మోడీ గో బ్యాక్ అంటూ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు. సిపిఐ మండల కార్యదర్శి మున్నంగి నరసింహారావు, సిపిఎం పెనమలూరు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడారు. ఈ కార్యక్రమం ఎస్.కె ఖాసిం, ఫండమనేని శ్రీనివాసరావు, మాదు నాగేశ్వరరావు, పుసులూరి పాత లక్ష్మి, తరిగొప్పల లావణ్య, పుసులూరి సత్యనారాయణ, మరిది భాస్కరరావు, మాది నాగేశ్వరావు, పెద్దపూడి శ్రీనివాసరావు, వాటపల్లి శ్రీరాములు, దాసరి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.


బంటుమిల్లిలో నిరసన తెలుపుతున్న నాయకులు


గన్నవరంలో నిరసన తెలుపుతున్న నాయకులు


పెనమలూరులో ఆందోళన తెలుపుతున్న నాయకులు

రోడ్ల నిర్మాణాలను చేపడతాం : మంత్రి



ప్రజాశక్తి-పెడన
ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుల, మత, ప్రాంత, రాజకీయాలను చూడ కుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. బంటుమిల్లి మండలం, ముంజులూరు గ్రామంలో మంత్రి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన రెండవ రోజు కొనసాగించి కరపత్రాన్ని లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముంజులూరు గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో ఇంటింటికి నీటి కుళాయి కనెక్షన్లు త్వరలోనే ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా సచివాలయానికిచ్చే రూ.20 లక్షల నిధులతో డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలు చేపడతామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలు విన్నవించగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి జెడ్పీటీసీ మలిసెట్టి వెంకట రమణ, బంటుమిల్లి ఎంపిపి వెలివెల చినబాబు, ఏఎంసీ చైర్మన్ పి. బాబురావు పాల్గొన్నారు.


300 మందికి అన్నదానం



ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : కార్తీక మాసంను పురస్కరించుకుని మచిలీపట్నం రైల్వే స్టేషన్ సమీపన గల యానాదులు కాలనీలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో శనివారం 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, విద్యుత్ శాఖ విశ్రాంత లైన్ ఇన్స్పెక్టర్ లంకి శెట్టి దుర్గా వెంకట సాయి ప్రసాద్ నిర్మల దంపతుల కుమారుడు రామకష్ణ కలిసి ఈ అన్నదాన కార్యక్రమానికి తమ కుమార్తె దివంగత ప్రవీణ పేరున నిర్వహించారు. పేదలు ఉండే ప్రాంతం ఎంచుకుని వారికి కార్తీక సమారాధన భోజనాలు అందించడం ఎంతైనా అభినందనీయమని లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ కన్వీనర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల ఆకలితో ఉన్న పేదవారిని గుర్తించాలని, పదిమంది సంతోషంగా ఉండే విధంగా మనకు ఉన్నంతలో సహాయ సహకారాలు అందించాలని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు మాజీ కౌన్సిలర్ లంకి శెట్టి వనజ, గ్రంధి వరలక్ష్మి, విద్యుత్ శాఖ ఉద్యోగులు సువర్ణ రాజు, మస్తాన్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో పారదర్శక పాలన : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారం గడపగడపకీ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలో ఇంటింటికి ఎమ్మెల్యే వంశీ పర్యటించారు. గత ప్రభుత్వం అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఏదో రకమైన వంక పెట్టి వారికి ఆ ఫలాలు దక్కకుండా ఎలా కత్తిరించాలనే ఆలోచనతో పరిపాలన చేయగా, నేడు మన జగనన్న ప్రభుత్వం అర్హులను అన్వేషించి మరీ లబ్ధి చేకూర్చుతోందన్నారు. పారదర్శక పాలన అంటే ఇదే అని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిబోరా, ఎంపీడీవో శేషగిరిరావు, ఈవోపీఆర్డి భాష, ఎంపీపీ, ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వంశీ

మధ్యాహ్న భోజన బడ్జెట్లో కోత విధించడం తగదు

ప్రజాశక్తి-ఉయ్యూరు : బేటి బచావో భేటీ పడావో నినాదంతో ఊదర గొడుతున్న కేంద్ర ప్రభుత్వం మధ్యాహ్నం భోజన పథకం బడ్జెట్లో కోత విధించడం దురదుష్టకరమని రాష్ట్ర కార్యదర్శి దయ రమాదేవి విమర్శించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్నం భోజన పథకం కార్మిక సంఘం కృష్ణాజిల్లా ఐదవ మహాసభ ఉయ్యూరులో శ్రామిక భవనం ఆవరణలో జరిగింది. ఈ సందరభంగా రమాదేవి మాట్లాడుతూ వంట ఏజెన్సీలకు నెలల తరబడి బిల్లులు చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని, అధిక వడ్డీలకు అప్పులు చేసి వండి పెడుతున్నారని రోజులో గంటల తరబడి శ్రమ చేస్తున్న కార్మికులకు గౌరవ వేతనం పేరుతో ఇచ్చే డబ్బులు కూడా నెలల తరబడి బకాయిలు ఉంటున్నాయని ఆమె విమర్శించారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించి కనీస వేతనాలు సామాజిక భద్రత కల్పించాలని, బడ్జెట్ పెంచాలని పథకాన్ని ప్రైవేటు సంస్థలకు బదలాయించకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కార్యదర్శి సమ్మక్క రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నూతన విద్యా విధానం ద్వారా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్కీం వర్కర్లకు ఉపాధి అవకాశాలు నిర్వీర్యమైపోతున్నాయని శ్రామిక మహిళా కన్వీనర్ పి ధనశ్రీ పేర్కొన్నారు. శ్రామిక మహిళలు ఇంటి పని నుండి అనేక రంగాల్లో పనిచేస్తున్నారని సంఘాలుగా ఏర్పడి తమ హక్కుల కోసం పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. విద్యార్థులకు నష్టకలిగించే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, దీనివలన పిల్లల విద్య దూరమయ్యే అవకాశం ఉందన్నారు. డిసెంబర్ 18 19 సిఐటియు కష్ణా జిల్లా మహాసభలను ప్రదం చేయాలని తీర్మానించారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గంను ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న దయ రమాదేవి

జిల్లా అధ్యక్షుడిగా మురళి, ప్రధాన కార్యదర్శిగా జి సమ్మక్క, కోశాధికారిగా రమాదేవి, సహాయ కార్యదర్శిగా విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలుగా ఝాన్సీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, జిల్లా సభ్యులు బి రాజేష్, సబ్జా బాలగంగాధర తిలక్, షేక్ ఇస్మాయిల్, నమ్మాలి గోపాల్, ఐద్వా బి. కీర్తి, ప్రజానాట్యమండలి సభ్యులు కంభం ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి మృతికి సంతాపం

ప్రజాశక్తి వత్సవాయి : మండల కేంద్రమైన వత్సవాయిలో సిపిఎం సీనియర్ సభ్యులు గంగుల వెంకటేశ్వర్లు సతీమణి మహాలక్ష్మి(61) ఆకస్మికంగా మృతి చెందారు. శనివారం ఉదయం ఇంట్లో పనులు చేస్తుండగా ఒక్కసారి గా బీపీ డౌన్ అయిపోయి పడిపోవడంతో స్థానికులు వద్ద ప్రథమ చికిత్సకు తరలించగా మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రెండు రోజుల క్రితం విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నట్లు కూడా తెలిపారు.ఆమెకు భర్త సిపిఎం పార్టీ సీనియర్ సభ్యులు గంగుల వెంకటేశ్వర్లు, కుమారుడు గంగుల కష్ణారావు, కుమార్తె కళావతి, కోడళ్ళు మనవళ్ళు మనవరాలు ఉన్నారు. విషయం తెలుసుకున్న సీనియర్ సిపిఎం పార్టీ సభ్యులు చిరుమామిళ్ల హనుమంతరావు, సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్, పెంటి కోటేశ్వరావు, ఏసుకోగు వెంకటరత్నం, పెంటి వెంకయ్య, మార్కపూడి స్వామి. భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు దేవయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు తాళ్లూరు మధు కుమారి కొంగర వెంకటేశ్వర్లు, తదితరులు మతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఆంధ్రప్రదేశ్ పంచాయత్ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎన్నికలు మండలం లోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లోని హైస్కూల్, మండల పరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా షేక్ అబ్దుల్ సలాం, పరిశీలకులుగా ఎం.శ్రీనివాస బాబు వ్యవహరిం చారు. పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ అధ్యక్షులుగా డి కిషోర్ కుమార్, ఉపాధ్యక్షులుగా ఎం డి రోషన్, ప్రధాన కార్యదర్శిగా పి గోవర్ధన రావు, సంయుక్త కార్య దర్శిగా ఎస్కే నన్నేసాహెబ్, కోశాధికారిగా బి లక్ష్మి, జిల్లా కౌన్సిలర్ 1 గా ఆర్ రాణి, జిల్లా కౌన్సిలర్ 2 గా ఎస్ రామలింగం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి షేక్ అబ్దుల్ సలాం తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కారంలో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

- సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని, సమస్యల పరిష్కారం కోసం విశాల ఐక్య ఉద్యమం నిర్మిస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలో సిఐటియు కార్యాలయంలో శుక్రవారం జగ్గయ్యపేట మండల 7 వ మహాసభ షేక్ గౌస్ మియా అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సిహెచ్ శ్రీనివాస్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక విధానాల ఫలితంగా దేశంలో, రాష్ట్రంలో, పారిశ్రామిక, వ్యవసాయ నిర్మాణ రంగాలు, చేతివత్తులు దెబ్బతిన్నాయన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ఉపాధి కోల్పోయారు. కరోనా కాలంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆత్మ నిర్బర్ భారత్ నినాదం కార్పొరేట్లకే లాభాలు తెచ్చి పెడుతున్నాయి తప్ప దేశీయ పరిశ్రమలను ఆదుకోవడానికి ఏమాత్రం తోడ్పడలేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని ముక్కలుగా చేసి అమ్మాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు చేతుల్లో పెట్టి ప్రజలపై మరిన్ని భారాల మోపుతున్నారు. ఈ కాలంలో పేదరిక అసమానతలు విపరీతంగా పెరిగాయని, ఆదానీ 12 లక్షల కోట్ల సంపదతో ప్రపంచంలో రెండో స్థానంలో నిలిచారన్నారు. ఎన్నడూ లేనివిధంగా నిరుద్యోగం9 శాతంకి, విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగా యన్నారు. పాలు, పెరుగు వంటి అన్ని వస్తువులపై, సేవలపై జిఎస్టి ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయన్నారు. ఉద్యోగ, కార్మికుల ఆర్థిక సమస్యలపై, హక్కులపై సిఐటియు నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 11వ మహాసభలు విజయవాడలో డిసెంబర్ 15,16 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. నివేదికను షేక్ గౌస్ మియా ప్రవేశ పెట్టగా ప్రతినిధులు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.కమల మాట్లాడుతూ కార్మికులకు, స్కీం వర్కర్స్ కు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎస్.ప్రణయ్, సిఐటియు మధ్యాహ్న భోజన పథకం నాయకులు మదార్బీ, పద్మ, ఆశా నాయకులు సుధారాణి, బేబీ రాణి, వెంకటరమణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆదూరి రాజు, ఎస్.డబ్ల్యూఎఫ్ హన్మంతరావు, నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు ఎస్ రామనాధం, పారా ఎలకమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు. అనంతరం 18మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జగ్గయ్యపేట మండల సిఐటియు అధ్యక్షురాలిగా డి.సుధారాణి, ప్రధాన కార్య దర్శి గా షేక్ గౌస్ మియా, ఉపాధ్యక్షులుగా పి.ఎలకమ్మ, మేరి, మదార్బీ, కార్యదర్శులుగా ఎస్ రామనాధం, బివీరావు, కోశాధికారి గా కుందెన శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా మరో 10 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



మాట్లాడుతున్న ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

లోక్ అదాలత్‌లో 2,021 కేసుల పరిష్కారం



నందిగామలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దశ్యం

ప్రజాశక్తి-నందిగామ

నందిగామ 16 వ అదనపు కృష్ణాజిల్లా కోర్టు ఆవరణలో శనివారం జరిగిన జాతీయ లోక్ అధాలత్‌కు మంచి స్పందన లభించింది. 2021 సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కరించి కక్షిదారులకు రూ.కోటి 76 లక్షల 93 వేల 200 రూపాయలు న్యాయమూర్తులు అందజేశారు. జాతీయ లోక్ అదాలత్ లో నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, నందిగామ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి రాజ్యం, జూనియర్ సివిల్ జడ్జి రమణారెడ్డి, అడిషనల్ జడ్జి జేసు రత్న కుమార్, అడిషనల్ జడ్జి మహాలక్ష్మి, పలువురు సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట :** జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జగ్గయ్యపేట కోర్ట్‌లో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ లో పిడిఎం కోర్టులో 75 కేసులు, ఏడీఎం కోర్టులో 1739 కేసులు మొత్తం 1814 కేసులు పరిష్కా రమయ్యాయి. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు కే శ్రావణి, ఎం శోభారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై ధనుంజయుడు, ఏజిపి టి ఎల్ నరసింహారావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

మోదీ తీరుతో రాష్ట్రానికి తీరని అన్యాయం

- చెవిలో పూలు పెట్టుకొని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన



నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ : ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పట్నం సభలో రాష్ట్రానికి ఇచ్చిన హామీలపై ఒక్క మాట మాట్లాడకుండా రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన తీరును ఖండిస్తూ డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం స్థానిక లెనిన్ సెంటర్లో చెవులో పువ్వులు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి, ప్రధాని నరేంద్ర మోడీ వ్యవహరిస్తున్న తీరు, సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి మెతకవైఖరికి వ్యతిరేకంగా ఆయా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కె.ప్రసన్న మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఎనిమిది సంవత్సరాల క్రితం రాష్ట్రానికి ఇచ్చిన హామీలు గురించి విశాఖ సభలో మాట్లాడకపోవడం తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక హెూదా, విభజన హామీలు అంశం మీద ప్రధాని నరేంద్ర మోడీని అభ్యర్థిస్తున్నట్లు సిఎం తెలుగులో మాట్లాడటం సరికాదన్నారు. హిందీలో కానీ ఆంగ్లంలో కాని మాట్లాడి ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర సమస్యలను అర్థమయ్యే టట్లు విశాఖ సభ సాక్షిగా వివరించినట్లయితే తెలుగు ప్రజలు హర్షించే వారన్నారు. కానీ ఆ రకంగా సిఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడకపోవడం ఆంధ్ర ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. ఇప్పటికైనా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వం పట్ల బానిసత్వం మాని మన ఎంపిలతో రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బిజెపి నాయకులు రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా విస్మరిస్తూ రాబోయే ఎన్నికల్లో ఏ విధంగా గెలవాలనే యావతో ఎన్నికల పొత్తుల హడావుడి తప్ప ఆపార్టీకి మరొకటి లేదన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక హెూదా, విభజన హామీలు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ,ఇతర అంశాల గురించి వామపక్షాలు తప్ప ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ వైఖరిపై ఎక్కడా కూడా మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికయినా బిజెపి మోసకారి తనం, ప్రధాని మోడీ వ్యవహరిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలోడివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.కష్ణ, ఎన్.నాగేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎమ్.సోమేశ్వరరావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, సిటీ నాయకులు రాము, నోహిత్ కష్ణ,సుభాని పాల్గొన్నారు.

విశాఖ అరెస్టలకు నిరసనగా సిఐటియు, ఎఐటియుసి నిరసన

విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయవద్దని మోడీ గో-బ్యాక్ అంటూ ఆందోళన చేస్తున్న విశాఖపట్నంలో చేసిన అరెస్టులను నిరశిస్తూ స్థానిక దాసరి భవన్ వద్ద సిఐటియు, ఎఐటియుసి ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాద్ మాట్లాడుతూ... ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ లో పర్యటన చేస్తున్న నేపథ్యంలో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం 637 రోజులుగా ఆందోళన చేస్తున్న ఉద్యోగ కార్మికులను అరెస్టు చెయ్యడం, శిబిరం ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు చేస్తున్న ఆందోళనను పరిగణనలో తీసుకొని విశాఖ ఉక్కుని ప్రైవేటీకరణ చేయబోమని, పూర్తిస్థాయి సామర్థ్యాన్ని ఉపయోగించి ఫ్యాక్టరీని నడుపుతామని విశాఖపట్నంలో హామీ ఇవ్వకుండానే ప్రధాని నరేంద్ర మోడీ ఈ రాష్ట్ర ప్రజలను తీవ్రంగా మోసం చేశాడని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశాఖపట్నంనకు విచ్చేసిన ప్రధాని మోడీ ఏ ఒక్క హామీని ప్రస్థావించకుండానే సభను ముగించారని, అలాగే సిఎం కూడా ఈ రాష్ట్రం ఎదుర్కొంటున్న ఏ ఒక్క సమస్యను ప్రధాని దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీ ప్రకారం రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వాలని, విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని,కడపలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని, జాతీయ హెూదా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇచ్చి పోలవరాన్ని నిర్మాణాన్ని వెంటనే పూర్తయ్యేలా అవసరమైన నిధులు కేటా యించి పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు నగర నాయకులు ఎం వి సుధాకర్ అధ్యక్షత న జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఎం సాంబశివరావు, విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మోడీ గో బ్యాక్ అంటూ కాంగ్రెస్ నాయకుల నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-కంచికచర్ల : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత, విభజన చట్టంలో ఉన్న హామీలను నెరవేర్చని ప్రధాని మోదీ రాష్ట్రానికి వచ్చే హక్కు లేదని పలువురు కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ విశాఖ రాకను నిరశిస్తూ శనివారం కంచికచర్ల నెహ్రూ సెంటర్ నుండి చెవిటికల్లు సెంటర్ వరకు డౌన్ డౌన్ నరేంద్ర మోడీ, గోబ్యాక్ మోడీ గోబ్యాక్ అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మోడీ ప్రజలకు ఇచ్చిన ఏ హామీని కూడా నెరవేర్చలేదని, ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పి మాట తప్పిన మోడీ ఆంధ్రాకు ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అయిన విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేట్ వ్యక్తుల పరం చేస్తున్న ప్రధాని విశాఖ రావాడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జయ్య, సూదుల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



కంచికచర్లలో నిరసన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

అభివృద్ధికి దూరంగా జగనన్న కాలనీలు

క్షేత్రస్థాయి సందర్శనలో జనసేన నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ తీరుతెన్నులను జనసేన పార్టీ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. జగనన్న కాలనీల్లో వసతులు అరకొరగానే ఉన్నాయని నాయకులు విమర్శించారు.

మచిలీపట్నం రూరల్ : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు జగనన్న ఇళ్ళు పేదలందరికీ కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ నేతత్వంలో (రుద్రవరం, దేశాయిపేట జి ప్లస్ త్రీ) ఇళ్ల నిర్మాణం, కరగ్రహారం వద్ద పేదలకు పంపిణీ చేసిన ఇంటి స్థలాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలోని జగనన్న కాలనీ, జగనన్న గ్రీన్ విలేజ్, జగనన్న టౌన్షిప్, జి ప్లస్ త్రీ ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే పూర్తి చేసే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీనాయకులు వంపు గడవల చౌదరి,గడ్డం రాజు, పినిశెట్టి నాగచాయ దేవి, మహమ్మద్ సమీర్,జన్ను నాగరాజు, పిచ్చయ్య బొమ్మ సానినరేష్, పినిశెట్టి వేణు,కర్రి మహేష్,బాషి, చింతలగుంట కొండ, బడేటిరమణ ,సాయనశివ, తోట భాస్కర్, వడ్డీ చిరంజీవి, వాలిశెట్టి సత్యనారాయణ ,సత్తిబాబు, వేముల వెంకటేశ్వరరావు, రామ్ జ్యోతి, సుదర్శన్, ఎరువశ్రీనివాస్, ఉడుముల బుజ్జి, ఎడంబాకుల వాసు, గుణ్ణం వాసు, ఈమని బాబు, తోట రాజేష్, గుణ్ణం సోమేశ్, చోటే బాజీ, లంకె శ్రీనివాస్, గంపల కష్ణ, నాగేంద్ర,పద్వి, పరుశురాం పవన్, విన్నకోట శ్రీకాంత్, చలమల శెట్టిగాంధీ,మైఖేల్, వేములచక్రి,యశ్వంత్, పవన్, నరసింహ, మణికంఠ, వీర మహిళలు శ్రీలక్ష్మి, ఉషారాణి, రంగమణి డివిజన్ ఇన్చార్జిలు మండల,పట్టణ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


గుడివాడలో


మచిలీపట్నంలో


కోడూరులో


అవనిగడ్డలో

గుడివాడ : జగనన్న ఇళ్ళు పేదలందరికీ కన్నీళ్లు నిరసన కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం రూరల్ మండలంలోని మల్లాయి పాలెం జగనన్న లే అవుట్ కాలనీలోమౌలిక వసతులను పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, సందు పవన్‌లు మాట్లాడారు. జనసేన పార్టీ నాయకులు పాలంకిసారథి, రామకృష్ణ, గంగాధర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నామని చెప్పుకునే జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయని కోడూరు మండల జనసేన నేతలు అన్నారు. శనివారం కోడూరు గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో ఉన్న జగనన్న కాలనీలో కోడూరు మండల జనసేన నేతలు పరిశీలించారు.

అవనిగడ్డ : జగనన్న కాలనీలు పేదలకు కన్నీళ్లు కార్యక్రమంలో భాగంగా జగనన్న మోసం హాష్ ట్యాగ్ తో మొదటిరోజు అవనిగడ్డ మండలంలోని అసరా పాలెం మోతుమూడి మండలి పురం పులిగడ్డ తిప్పపాలెం గ్రామాలలో జగనన్న కాలనీలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల్లోని జగనన్న కాలనీలో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పాలెంలో గ్రామంలో జగనన్న కాలనీకి వెళ్లే పదిహేను అడుగుల ప్రధాన రహదారి నిర్మించకపోవడం కారణంగా గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు స్థలంలోకి మెటీరియల్ చేర్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోడ్డు, మంచినీటి సౌకర్యం లాంటివి ఇప్పటివరకు కల్పించలేదన్నారు. ఒడలి పురం కాలనీలో ఇప్పటివరకు నాలుగు అడుగుల మేర నీరు నిల్వ ఉండి గృహాలు నిర్మించుకోవడానికి ఏమాత్రం అనుకూల పరిస్థితులు లేకపోవడం కారణంగా లబ్ధిదారులు ముందుకు రావడంలేదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, బచ్చు వెంకట్, నారాయణ, తుంగల వేణు, రాజనాల వీరబాబు, కమ్మిలి సాయి, భార్గవ, బచ్చు శ్రీహరి, బాల భాస్కర్, శివనాగులు, మండలి ఉదయ్, పవన్ కళ్యాణ్, రాజేష్, తుంగల నరేష్, కోసూరి అవినాష్, భాస్కర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత : కైలే

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని మంటాడ గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఐద్వా జిల్లా నాయకురాలు బి.వేణుకుమార్ ఎమ్మెల్యేను కలిసి కళ్యాణమస్తు పథకంలో అర్హత పదో తరగతి అని ఉందనీ, దానిని తొలగించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజ్యలక్ష్మి, గ్రామ కార్యదర్శి సునీత, వైసిపి నాయకులు మేరుగు సుబ్బారావు, కంబపు రాంబాబు, యేనుగు మస్తానరావు, కోడిపోయిన కోటేశ్వరరావు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఇఒ మాధవీ లత, వంగవీటి ప్రసాద్, మారపాక మహేష్, కొడమంచిలి మహేష్, జి.సీతారామయ్య, మండాడ గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, తాడంకి గ్రామ సర్పంచ్ జంపాల ధనలక్ష్మి, గురజాల గ్రామ సర్పంచ్ జంపాల వీర వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఎఇ బిక్షం, కరెంటు ఎఇ శ్రీనివాసరావు, ఎంపీటీసీ శ్రీలక్ష్మి, సుభాష్ చంద్రబోస్, అజీజ్, అగినపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, వైసిపి మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.


కైలే అనిల్‌కుమార్‌ను సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

రాజీమార్గమే శ్రేయస్కరం

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాజీవ్ మార్గం ద్వారా కక్షిదారులు సమస్యలు పరిష్కరించుకోవాలని అదే సరైన మార్గమని సీనియర్ సివిల్ జడ్జి విజయ కళ్యాణి సూచించారు. శనివారం అవనిగడ్డ సబ్ కోర్టు ప్రాంగణంలో మెగా లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1086 కేసులు పరిష్కరించడంతోపాటు రూ.1.02 కోట్లు పరిష్కారం చెల్లింపులు నిర్వహించారు. మండల లీగల్ సర్వీస్ సెల్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని న్యాయమూర్తి ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా 1036 క్రిమినల్ కేసులు 52 సివిల్ కేసులు పరిష్కరించినట్లు న్యాయమూర్తి చెప్పారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎల్ గోపినాథ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



బంటుమిల్లి : కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్, మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్ ఇ.సుధాకర్ రావు అన్నారు. శనివారం స్థానిక కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ సుధాకర్‌రావు మాట్లాడారు. లోక్ అదాలత్ ద్వారా 610 కేసులను కక్షిదారులు రాజీ చేసుకున్నారు. వీటిలో ఐపీసీ కి సంబంధించి సివిల్, క్రిమినల్, బ్యాంకు పి ఎల్ సి కేసులు రాజీ అయినట్లు కోర్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్ సుధాకర్ రావు తో పాటు న్యాయవాదులు పళ్లెం వీర వెంకటేశ్వరరావు, సుజ్ఞానం అశోక్ కుమార్, బంటుమిల్లి, కృత్తివెన్ను పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, బ్యాంకు శాఖ అధికారులు ఉన్నారు.

14న పెద్ద సింగ్ లక్ష్మణరావు జయంతి

ప్రజాశక్తి-అవనిగడ్డ

మచిలీపట్నం మాజీ శాసనసభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీసీ నేత కీర్తిశేషులు పెద్ద సింగ్ లక్ష్మణరావు శత జయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఎపి సంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ మండల పరిధిలోని పులిగడ్డ మత్స్యకారుల కాలనీలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మణరావు 1962 నుంచి 78 వరకు మచిలీపట్నం శాసనసభ్యులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఈనెల 14వ తేదీన మచిలీపట్నం కోనేరు సెంటర్లో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించే శత జయంతి మహోత్సవ కార్యక్రమాల ద్వారా రాజకీయాలకు అతీతంగా స్మరించుకోవడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు సింగోత్ బాబురావు నాగిడి రాంబాబు నాగిడి శివ నాగేశ్వరరావు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం : ఎంపిపి

గన్నవరం : గ్రామీణ ప్రాంతంలోన నిజమైన క్రీడా ప్రతిభ దాగుందనీ, దానిని వెలికితీసేందుకే జగనన్న క్రీడా సంబరాలను నిర్వహిస్తున్నామని గన్నవరం ఎంపీపీ అనగాని రవి అన్నారు. గన్నవరం నియోజకవర్గ క్రీడ జట్ల ఎంపిక శనివారం నాడు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో క్రీడా ప్రాంగణంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మగడ్డ రవీంద్ర భవాని అధ్యక్షత వహించారు.


పోటీలను ప్రారంభిస్తున్న అనగాని రవి

రవి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రగతి అనేది పట్టుదలతోనే వస్తుందని క్రమశిక్షణతో రాణించి ఏ క్రీడాకారుడైన ఆత్మస్థైర్యముతో ముందుకు వెళతారని అన్నారు. గన్నవరం ప్రాంతంలో పేద క్రీడాకారుడైన ఆర్థికంగా వెనుకబడి ముందుకు వెళ్లలేని పరిస్థితి ఉంటే తప్పకుండా వారికి గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్ల వినని వంశీ నాయకత్వంలో అండగా నిలుస్తామని చెప్పారు. గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి సంతోష్ కుమార్ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడల అండర్ 17 క్రికెట్ కి ఎంపిక అయినందుకు ఎం.పీ.పీ అనగాని రవి 5000 రూపాయలు బహుకరించారు రవీంద్ర భవాని మాట్లాడుతూ విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నిడమర్తి రామారావు మాట్లాడారు. గన్నవరం నియోజకవర్గ క్రీడానిర్వహణ బాధ్యులు దాసరి శ్రీహర్ష, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సి. హెచ్ చంద్రశేఖర్,ధనియాల నాగరాజు,మంగయ్య, కె.వి రామారావు, రాంబాబు, టన్యా గిరి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నిరసన

అవనిగడ్డ : అవనిగడ్డలో ప్రభుత్వం ఇచ్చిన జగనన్న కాలనీల్లో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు మురుగునీటి కయ్యలుగా మారాయని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. శనివారం అవనిగడ్డ ఒకటో వార్డులోని పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ వైఖరి పై మండల తెలుగుదేశం పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం ఆ ప్రాంతాన్ని సందర్శించిన టిడిపి నాయకులు మాట్లాడారు. కేటాయించే స్థలంలో అక్కడ మెరకతోలి ఇల్లు కట్టించి ఇస్తామని పేదలకు హామీ ఇవ్వడంతో అక్కడ స్థలాలు తీసుకునేందుకు లబ్ధిదారులు ముందుకు వచ్చారన్నారు. ప్రభుత్వం స్థలాలు ఇచ్చి చేతులు దులుపుకుందే తప్ప ఆ మురుగునీటి కయ్యలను పూడ్చలేదని పేర్కొన్నారు. అవనిగడ్డలో ఎమ్మెల్యే వెంచర్లకు మాత్రం లంక మామన్యం పక్కన ఉన్న మెరక స్థలాలు ఇచ్చి పేదలకు మాత్రం ఇలాంటి మురికి నీటి కయ్యల ప్రాంతంలో వరద వచ్చే మునిగిపోయే ప్రాంతంలో స్థలాలు ఇచ్చారని ఆరోపించారు. పార్టీ నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు బండే రాఘవ, దాసినేని శ్రీనివాసరావు, అడపా శ్రీనివాసరావు, గుంటూరు వినయ్, గరికపాటి హరి, చెన్ను గాంధీ, పుల్లగూర రాజేంద్రరావు, మెగావత్ గోపి, మేడికొండ అనిల్, దాసినేని మల్లేశ్వరరావు, లుక్కా శ్రీనివాసరావు, కోట సాయి, పరిమిశెట్టి బాబు పాల్గొన్నారు.


అవనిగడ్డలో టిడిపి నాయకుల నిరసన

విజయవాడను సుందరంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరం మరింత సుందరంగా కనిపించేలా రహదారులకు ఇరువైపులా ఆకర్షణీయంగా ఉండే మొక్కలను విస్తృతంగా నాటాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు నగరపాలక సంస్థ కమిషనర్, అధికారులను కోరారు. నగరం పచ్చల హారంలో భాగంగా రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమంపై శనివారం కలెక్టర్ డిల్లీరావు నగరపాలక సంస్థ కమిషనర్, అధికారులతో కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదార్లకు ఇరువైపుల పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం కల్పించాలన్నారు. రోడ్డు మార్గాన మిడియన్ ప్రదేశంలో అందమైన పూల మొక్కలతో ఆకట్టుకునేలా పచ్చదనాన్ని సంతరించేలా తీర్చిదిద్దాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి నగరానికి చేరుకునే నాలుగు వైపులా రహదారులకు ఇరువైపులా కనీసం 100 మొక్కలను ఇరువైపులా 50 చొప్పున నాటి వాటిని సంరక్షించాలన్నారు. ఆకర్షణీయంగా ఉండే పూలమొక్కలైన లాగర్ స్ట్రోమియా, బహునియా, కాసియా ఫిస్టులా, జకరండ ఎవెన్యూ, ఓర్నమెంటెల్ బ్యాంబు, చంపక, రాయల్ ఫామ్, బూటియా, చెర్రీ ట్రీ రకంమొక్కలను పెంచడం ద్వారా వివిధ రంగుల ఆకర్షణీయమైన పుష్పాలతో నగరం సుందరీకరణ సంతరించుకుంటుందని కలెక్టర్ అన్నారు. కనకదుర్గమ్మ వారధి నుండి నగరానికి చేరుకునే ప్రారంభంలో జాతీయ రహదారికి కుడివైపున ఉన్న మార్గంలో మరింత ఆకర్షణీయమైన మొక్కలను నాటాలని తద్వారా వివిధ ప్రాంతాల నుండి నగరానికి చేరుకునేవారు ఆహ్లాదాన్ని పొందుతారన్నారు. మొక్కలు నాటి వాటిని టీ గార్డుల ద్వారా సంరక్షించాలన్నారు. నగరం అంతటా రహదాలకు ఇరువైపులా కనువిందు చేసే అందమైన పూల మొక్కలను పెంచడం ద్వారా నగరం మరింత పచ్చని శోభ సంతరించుకుంటుందని కలెక్టర్ డిల్లీరావు అన్నారు.

16న విద్యుత్ వినియోగదారుల సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 16న నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో పెద్ద ఎత్తున విద్యుత్ వినియోగదారులు పాల్గొని విజయవంతం చేయాలని ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎం శివప్రసాదరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ...విజయవాడ నగర పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడానికి విజయవాడ సూపరింటెండింగ్ ఇంజినీర్ ఆఫీసులోని కాన్ఫరెన్స్ హాలులో జరుగుతున్న విద్యుత్ సమస్యలు, వాటి పరిష్కారంపై జరిగే అవగాహన సదస్సులో ఎపిసిపిడిసిఎల్ సిజిఆర్ఎఫ్ ఛైర్‌పర్సన్ విక్టర్ ఇమాన్యుయేల్ పాల్గొంటారని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ విధానాలతో ప్రజలపై భారాలు

శిబిరాలు కూడా నిర్వహించడంలేదని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న కొండపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండపల్లి టౌన్ కార్యదర్శి ఎం.మహేష్, సభ్యులు చింతల శివ, కె.బేబీ, షేక్ బాషా, మల్లెల పార్వతి, ఎస్.వెంకట్రావమ్మ, అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి నిరీక్షణ

సిపిఎం నాయకుడు మరియదాసు సంఘీభావంగా మాట్లాడారు. బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, సిపిఐ నాయకులు లక్ష్మయ్య,కె.విజయరావు, జనసేన నాయకులు జిల్లా కార్యదర్శి బండ్రెడ్డి రవి, పొదిలి దుర్గారావు, పచ్చిపాల లక్ష్మణరావు, గుంటుపల్లి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కట్టుకోవడానికి 15 లక్షల ఇవ్వాలి. ఎన్. ప్రవీణ్



ప్రభుత్వం గతంలో ప్రకటించిన విధంగా ఇంటికి రూ.9 లక్షలు కాకుండా ఇప్పుడు పెరిగిన రేట్లు ఖర్చులు దష్టిలో పెట్టుకొని 15 లక్షలు చెల్లించాలి. అమౌంట్ పెంచి వన్ సెటిల్మెంట్ చేసి ఇప్పించాలి. ఇంటికి అన్ని మౌలిక వసతులు కల్పించాలి. అద్దె బకాయిలు 39 నెలలకు చెల్లించాలి. ఆర్ అండ్ ఆర్ కాలనీ కి వెళ్లటానికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయాలి. రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలు ఇప్పించాలి. లేకుంటే పేదల పవర్ చూస్తారు. అల్లాపురంలో 9 ఇళ్లను ఆర్ అండ్ బి రోడ్ విస్తరణలో తొలగించారు. వారికి అద్దె డబ్బులు రూ.50 వేలు మాత్రమే ఇచ్చారు. అద్దె బకాయిలు కూడా ఇప్పించాలి.

పేదలంటే లెక్క లేదు : బి.కిరణ్



పేదలంటే ఈ ప్రభుత్వానికి లెక్క లేకుండా ఉంది. గత ప్రభుత్వం కొన్ని సమస్యలైనా పరిష్కారానికి చర్యలు తీసుకుంది. ఈ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ముందుకు రావడం లేదు. మా ఇల్లు కూలగొట్టి గోడ కట్టుకున్నారు. మమ్మల్ని గాలికి వదిలేశారు. తామంతా దళితులం. న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వంశీ అనేకసార్లు అధికారుల వద్దకు తీసుకెళ్లారు. ఇదిగో చేసేస్తాం అని చెప్పడం తప్ప పని జరగడం లేదు. జగన్ దగ్గరికి వెళ్లినా అదే జరుగుతుంది. ఇలా ఎంతకాలం అవస్థలు పడాలి. మాకు కేటాయించిన స్థలాల్లో మౌలిక వసతులు కల్పించడంతోపాటు ఇల్లు కట్టించి ఇవ్వాలి. ముఖ్యంగా అద్దె బకాయలు తక్షణమే చెల్లించి ఆదుకోవాలి.

మాది న్యాయ పోరాటం: కె.విజయ్‌కుమార్



మేము చేస్తున్నది న్యాయ పోరాటం. అడుగుతున్నవి గొంతెమ్మ కోర్కెలు కాదు. గత ప్రభుత్వం మాకు ఇస్తానన్నవి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ విధమైన న్యాయం చేయడానికి ముందుకు రాకపోవడం బాధాకరం. నిర్వాశితుల దీక్షలకు సీపీఎం, సిపిఐ, జనసేన పార్టీ నాయకులు మద్దతు తెలపడం హర్షణీయం. ఎన్నాళ్లు ఓర్పుతో ఉండాలి. దుర్భర జీవితాన్ని గడుపుతున్నాం. సరైన గూడు లేక పరదాల చాటున ఉంటున్నాం. విమానాశ్రయ విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాశితులను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని వైసీపీ ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించింది. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో పక్కా ఇళ్లు కట్టిస్తామని చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి. ప్రభుత్వంతోపాటు కలెక్టర్ తక్షణం స్పందించారని విన్నవిస్తున్నాం.

14 నుంచి కెబిఎన్‌లో పోటీలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: కొత్తపేటలోని కెబిఎన్ కళాశాల డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్సెస్ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి వారం రోజుల పాటు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రారంభోత్సవ సభతో పాటు కేబీఎన్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులకు పోటీలు ఉంటాయని తెలిపారు. 15వ తేదీన నగరంలోని విద్యాసంస్థలకు చెందిన ఎనిమిది, తొమ్మిది, పది తరగతులకు చెందిన విద్యార్థులకు స్పెల్‌బీ, వ్యాసరచన పోటీలు ఉంటాయని తెలిపారు. అదే రోజు కేబీఎన్ కళాశాల డిగ్రీ విద్యార్థులకు పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. 16వ తేదీన నగరంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు స్టోరీ టెల్లింగ్, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కేబీఎన్ షైన్ విద్యార్థులకు పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. 17వ తేదీన డిగ్రీ విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు, 18వ తేదీన డిగ్రీ విద్యార్థులకు సంప్రదాయ వస్త్రధారణ పోటీలు ఉంటాయని వివరించారు. పోటీలకు సంబంధించిన మరింత సమాచారం కోసం లైబ్రరీయన్ శ్రీనివాసరాజు, ఫోన్ నెంబరు 9676685698కు సంప్రదించాలని కోరారు.

53వ డివిజన్‌లో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ నియోజకవర్గంలోని 53వ డివిజన్‌లో రూ.5 లక్షలతో అభివృద్ధి పనులకు శనివారం శ్రీకారం చుట్టారు. బూరాడ వారి వీధి మొదటి అడ్డ రోడ్‌ను రూ.5 లక్షల వ్యయంతో నూతన సిమెంట్ రోడ్ నిర్మాణానికి డివిజన్ కార్పొరేటర్ మహదేవు అప్పాజీరావు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ అధ్యక్షుడు గురుమహంతు మహేష్, పి.శారద, భాను, అంజి, శంకర్, తొత్తడి దుర్గారావు, ప్రకాష్, అరసవల్లి కంచిబాబు, గ్రంధి మహేష్, జిల్లెళ్ల రామారావు, నల్లబెల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 14న బాలల దినోత్సవం సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో శనివారం చిన్నారులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. సెంట్రల్ నియోజకవర్గం పరిధిలోని 1వ డివిజన్‌తో పాటు 28, 62 డివిజన్లలో రన్నింగ్, లెమన్‌స్పూన్ తదితర ఆటలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి కె శ్రీదేవి మాట్లాడుతూ చిన్నారుల్లో క్రీడా స్ఫూర్తినిచ్చే విధంగా ఈ ఆటలు జరిగాయన్నారు. ప్రతి పాఠశాలలో తప్పని సరిగా విద్యార్థులకు క్రీడలను ప్రోత్సహించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సెంట్రల్ జోన్ కార్యదర్శి ఝాన్సీ, నాయకులు షకీలా, ఆషా, దేవి కుమారి, విజయ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సిఎన్‌జి సెగ్మెంట్‌లోకి టయోటా

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: సిఎన్‌జి సెగ్మెంట్‌లోకి టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రవేశించినట్లు సంస్థ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. టయోటా గ్లాంజాస్, అర్బన్ క్రూయిజర్, హైరైడర్ మోడల్ లైనప్ రెండింటిలోనూ వినియోగదారులు ఎంచుకోవానికి మరిన్ని మోడల్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. కస్టమర్లు ఎంచుకోవడానికి ఎకోఫ్రెండ్లీ, చౌకైన ఆప్షన్లను అందిస్తుందని తెలిపారు. వినియోగదారుల రవాణా అవసరాలను తీర్చేందుకు టయోటా ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. సిఎన్‌జి సెగ్మెంట్‌లోకి టయోటా ప్రవేశించడం ఆనందంగా ఉందని తెలిపారు. నగరంలోని టయోటా షోరూమ్ నందు సిఎన్‌జి వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.



22వ డివిజన్‌లో సిపిఎం నేతల పర్యటన

ప్రజాశక్తి-విజయవాడ

కృష్ణలంక 22వ డివిజన్‌లో ప్రజాసమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి ప్రణాళికను సిద్ధం చేసే కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. డివిజన్‌లోని స్వర్గపురి వద్ద వాటర్‌పైప్‌లైన్ల కనెక్షన్లకు డబ్బులు చెల్లించి తీసుకోవాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా డబ్బులు చెల్లించే పరిస్థితి లేదని స్థానికులు వివరించారు. పద్మావతి ఘాట్‌లో ఏర్పాటు చేసిన ఫుడ్‌కోర్టు నుంచి వస్తున్న వేస్ట్ వాటర్ వల్ల స్వర్గపురి మొదట్లో లైను గృహాల్లోకి మురుగునీరు చేరి ఆ ప్రాంతం అంతా దుర్గంధపూరితంగా తయారవుతుందని, ఇళ్లల్లో ఉండలేకపోతున్నట్లు సిపిఎం నాయకుల ఎదుట స్థానికులు వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు బత్తుల చిన్నారావు మాట్లాడుతూ స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను సంబందిత నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. సమస్యలను పరిష్కరించడంలో అధికార వైసిపి నేతలు విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో టి.తాండవ కష్ణ, తాత సాంబయ్య, వాజ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లకు వైసిపి గ్రహణం : జనసేన



టిడ్కో ఇళ్ళ వద్ద నిరసన తెలుపుతున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-భవానీపురం: జక్కంపూడిలోని టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకుండా వైసిపి ప్రభుత్వం కాలయాపన చేస్తోందని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకటమహేష్, మైలవరం ఇన్‌చార్జ్ అక్కల గాంధీ అన్నారు. శనివారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో టిడ్కో గహ సముదాయాన్ని వారు సందర్శించారు. ముందుగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి వంగవీటి మోహన్‌రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుంచి భారీ ర్యాలీగా జక్కంపూడి షాబాద్‌లో ఉన్న టిడ్కో గహ సముదాయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జక్కంపూడిలో 10,624 టిడ్కో ఇళ్లకు 8,284 నిర్మాణం పూర్తయ్యాయన్నారు. లబ్ధిదారులు అప్పులు చేసి గత ప్రభుత్వంలో రూ.25 వేల నుంచి లక్ష వరకూ చెల్లించారని తెలిపారు. నేడు వాటికి వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిడ్కో ఇళ్లకు వెసిపి గ్రహణం పట్టిందన్నారు. ఘాటుగా విమర్శించారు. ప్రభుత్వం రాబోయే రెండు నెలల్లో పనులన్నీ పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయకపోతే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి వంశీకృష్ణ, షేక్ అమీర్‌బాష, నాగబాబు, వేంపల్లి గౌరీ శంకర్, కొరగంజి రమణ, పొట్నూరి శ్రీనివాసరావు, వెన్న శివశంకర్, బొమ్ము రాంబాబు, భవానీ ప్రసాద్, ఏలూరి సాయి శరత్ పాల్గొన్నారు.

24న తృష్ణ ప్రతిభాపాటవ పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక శేషాద్రిరావు ఇంజనీరింగ్ కళాశాలలో



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

ప్రముఖ ఐఇఇఇ విద్యార్థి విభాగం వారి అనుసంధానంతో ఈసీఈ, ఇతర విభాగాల నేతత్వంలో తృష్ణ పేరిట ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది కూడా ఈనెల 24న వివిధ సాంకేతిక, సాంస్కృతిక, సాహిత్య పోటీలను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జివి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్ శనివారం తెలిపారు. తృష్ణ పోటీలను కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సాంకేతిక పత్ర, పోస్టర్ ప్రదర్శన, క్విజ్, సాంకేతిక నమూనాల ప్రదర్శన, నృత్య ప్రదర్శన, సంగీత గాన, వాయిద్యాల ద్వారా సంగీత ప్రదర్శన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ బహుమతులు, పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కోదండ రామారావు, డాక్టర్ ఎం ఆర్ సి హెచ్ శాస్త్రి, డాక్టర్ వై రామకష్ణ, డాక్టర్ బి దాసు, కన్వీనర్ డాక్టర్ ఎం కామరాజు, కోఆర్డినేటర్లు ఇ.వర్గీల్ కుమార్, డాక్టర్ టిఆనంద్ బాబు, అధ్యాపకులు అధ్యాపకేతర బందం, విద్యార్థి నిర్వాహకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ద్రోణాదుల సుబ్బారావు సంస్మరణ సభ


ప్రజాశక్తి-పెదపారుపూడి

సిపిఎం సీనియర్ నాయకులు, గుడివాడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దోణాదుల సుబారావు సంస్కరణ సభ ఆదివారం ఉదయం 10.30 గంటలకు జరుగుతుందని సిపిఎం పట్టణ అధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. తన అధ్యక్షతన గుడివాడ బైపాస్ రోడ్డు శివాలయం సమీపంలోని స్కంద అపార్టుమెంట్‌లో జరిగే ఈ సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. రఘు, మాజీ ఎంఎల్‌ఏ రావి వెంకటేశ్వరరావు, వైసిపి అధికార ప్రతినిధి దుక్కిపాటి శశిభూషణ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నుగలాపు వెంకటేశ్వరరావు, ఎన్‌టిఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు పాలేటి శివసుబ్రహ్మణ్యం(చంటి) , తెలుగు మహిళా నాయకులు యార్లగడ్డ సుధారాణి తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

నిరుద్యోగ మహిళలకు ఉపాధి కోర్సుల్లో శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో గత 17 సంవత్సరాలుగా మెండు రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్, ఫ్యాషన్ డిజైన్, ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ ఎడ్యుకేషన్‌తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేషన్ స్కిల్స్ పర్సనాలిటీ డెవలప్మెంట్ తోపాటు అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఢిల్లీలో హైకోర్ట్ న్యాయవాదిగా పనిచేస్తున్న మెండు మురళి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులు ఆర్థికంగా ఎదగాలనే ఉచితంగా శిక్షణ ఇవ్వటమే గాక వారి ఉపాధికి ఉపయోగపడే సర్టిఫికెట్లు కూడా అందిస్తున్నామన్నారు. గత 17 సంవత్సరాలుగా అనేకమంది నిరుద్యోగులు తమ శిక్షణా కేంద్రం ద్వారా శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందటమే కాక ఉద్యోగాలు కూడా పొందాలన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలు 9818361558 ఈ సెల్ నెంబర్ కి ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



నాణ్యమైన వైద్య సేవలపై డాక్టర్లు దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-గన్నవరం

వైద్య రంగంలో వస్తున్న ఆధునీకతను అందిపుచ్చుకుంటేనే క్వాలిటీ వైద్యం రోగులకు అందించడానికి వీలుంటుందనే విషయాన్ని యువ వైద్యులు గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి. కష్ణ బాబు అన్నారు. గన్నవరం మండలం చిన



డాక్టర్లకు మెమొంటోలు అందజేస్తున్న కృష్ణబాబు

ఆవుటపల్లి డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో ఇంటర్నేషనల్ ఆపరేషన్ స్మైల్ సంస్థ, పిన్నమనేని సిద్ధార్థ సంయుక్త సౌజన్యంతో నిర్వహిస్తున్న గ్రహణం మొర్రి ఉచిత ఆపరేషన్ వైద్య శిబిరం శనివారంతో ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. ఎస్. ఎన్ మూర్తి అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో కృష్ణబాబు మాట్లాడుతూ దేశంలో ప్రతి ఏడాది 35 వేల మంది పిల్లలు గ్రహణం మొర్రి భారిన పడుతున్నారని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ ప్రభావం పిల్లల్లో ఎక్కువగా ఉంటుందన్నారు. పేద కుటుంబాల్లోని గర్భిణీలు సరైన పౌష్టికాహారం తీసుకొని కారణంగా వారికి పుట్టే పిల్లలు రోగాల భారిన పడుతున్నారని తెలిపారు. నిజం చెప్పాలంటే ప్రస్తుతం దేశంలో 53 శాతం మంది గర్భిణీలు రక్తహీనతతో బాధపడుతున్నారన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆరోగ్య రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గ్రామాలకు వైద్యాన్ని చేరువ చేయడానికి 46వేల మందిని హెల్త్ వర్కర్లను తీసుకున్నట్లు తెలిపారు. పేదలకు క్వాలిటీ వైద్యాన్ని అందించడానికి వైద్య విధానాన్ని బలోపేత చేస్తున్నారని చెప్పారు. అంగన్వాడి సెంటర్లతో పాటు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కూడా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో వస్తున్న కొత్త రోగాలను అదుపు చేయడానికి ఆధునిక వైద్య విధానంలో వస్తున్న మార్పులను యువ వైద్యులు ఆకలింపు చేసుకునేందుకు కషి చేయాలని సూచించారు. 15 సంవత్సరాలుగా స్మైల్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా గ్రహణ మొర్రి ఆపరేషన్లు చేయడం సంతోషంగా ఉందన్నారు. అయితే పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రిలో పర్మినెంట్ ఆపరేషన్ సెంటర్ చేయడానికి యాజమాన్యం కషి చేయాలని కోరారు. దీనికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం స్మైల్ సంస్థ వైద్యులు, ప్రతినిధులతో పాటు ఆపరేషన్లకు సహకరించిన పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలోని పలువురు వైద్యులకు, వైద్య విద్యార్థులకు మెమొంటోలు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజీ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్, స్మైల్ ఆపరేషన్ ప్రతినిధులు డాక్టర్ అభి సేన్ గుప్త, మహా శ్వేత దూబే పాల్గొన్నారు. 96 మంది పిల్లలకు ఆపరేషన్లు చేసి వ్యాధిని సరి చేశారు. కష్ణ బాబు పిల్లల తల్లిదండ్రులతో కాసేపు ఇంట్రాక్ట్ అయ్యారు. పిన్నమనేని సిద్ధార్థ యాజమాన్యం కృష్ణ బాబును ఘనంగా సత్కరించింది.

జిల్లాలో 30,284 కేసుల పరిష్కారం : అరుణసారిక

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ శనివారం జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ అరుణ సారిక తెలిపారు. జిల్లావ్యాప్తంగా వున్న అన్ని కోర్టుల ప్రాంగణాలు కలిపి 45 లోక్ అదాలత్ బెంచ్లు ఏర్పాటు చేసి 30,284 కేసులు రాజ్ ద్వారా పరిష్కారం చేశామన్నారు. వీటిలో 5 మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. మచిలీపట్నం కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో అరుణ సారిక, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ.పద్మ పాల్గొన్నారు.కక్షీ దారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో వారి వారి తగాధలను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవడం జరిగిందన్నారు. జాతీయ లోక్ అదాలత్ లో 29, 394 క్రిమినల్ కేసులు. 236 సివిల్ కేసులు. 242 చెక్ బౌన్స్ కేసులు పరిష్కరించారన్నారు. 108 మోటార్ వాహన ప్రమాద క్లెయిమ్ లకు గాను రూ.4.99 కోట్లు లు నష్టపరిహారంగా ఇచ్చేందుకు కంపెనీలు అంగీకరించాయన్నారు. 274 ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించామన్నారు.

ప్రజాప్రతినిధులకు సన్మానం

ప్రజాశక్తి మోపిదేవి

మండల కేంద్రం మోపిదేవి పశు వైద్యశాల వద్ద శనివారం సాయంత్రం మోపిదేవి లోని వ్యవసాయ సహకార పరపతి సంఘం నుండి ఏకగ్రీవంగా ఎన్నిక కాబడిన రావి రాంప్రసాద్, గ్రామంలోని రెండు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ల నుండి ఏకగ్రీవంగా మూడోసారి ఎన్నికైన రావి లక్ష్మణరావు, బొందలపాటి వెంకటేశ్వర ప్రసాదులను స్థానిక ప్రజాప్రతినిధులు శాలువాలతో, పూలమాలతో శనివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోమోపిదేవి జడ్పిటిసి సభ్యులు మె డబలిమి మల్లికార్జున రావు, మాజీ సి డి సి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు నడకుదుటి జనార్ధన రావు, కొల్లి మురళి,విసం శెట్టి రాజా, గద్దె శ్రీహరి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నెల రోజుల్లో సమస్య పరిష్కరిస్తా : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం విమానాశ్రయంలో ఇళ్లు కోల్పోయిన నిర్వాశితుల సమస్యను నెల రోజుల్లో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీ మోహన్ హామీ ఇచ్చారు. శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించిన ఎమ్మెల్యే వంశీని విమానాశ్రయ విస్తరణ బాధితులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందించి నెల రోజుల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పోరాట కమిటీ ప్రతినిధులు తాడి ప్రదీప్, ఏసురత్నం, సుధాకర్, జోజి, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

లారీ ఢీకొని బాలుడు మృతి


ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

అతివేగంతో దూసుకొచ్చిన లారీ బాలుడిని ఢీకొనటంతో అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మచిలీపట్నం మండలంలోని కోన గ్రామంలో సాయంత్రం చోటుచేసుకుంది. తాలూకా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోన గ్రామానికి చెందిన గంజాల రవి కుమారుడు గంజాల ఓం స్వరూప్ ను భారత్ సాల్ట్ కంపెనీ కి చెందిన లారీ ఢీకొనటంతో మెదడు బయటికి వచ్చి అక్కడికక్కడే మృతిచెందాడు. అప్పటివరకు కళ్ల ముందు ఆడుకున్న బాలుడు విగత జీవిగా పడి ఉండడాన్ని చూసిన ఆ తల్లి మనసు తల్లడిల్లిపోయింది. ఈ హృదయ విధారకర ఘటన గ్రామస్తులను కంటతడి పెట్టించింది. బాలుని తండ్రి ఫిర్యాదు మేరకు తాలూకా ఇన్‌ఛార్జి ఎస్ఐ కె.నాగరాజు లారీ డ్రైవర్‌ను అదుపు లోనికి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా వెంకటేశ్వర ప్రసాద్

ప్రజాశక్తి-మోపిదేవి

మండల కేంద్రమైన మోపిదేవి పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా బొందలపాటి వెంకటేశ్వరప్రసాద్ శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి, రిటైర్డ్ కోపరేటివ్ అసిస్టెంట్ మేనేజర్ టి.వెంకటేశ్వరరావు ఈనెల 10న నామినేషన్లు స్వీకరించారు. 11న పరిశీలన చేశారు. శనివారం 8 మంది డైరెక్టర్లలో ఒకరైన బొందలపాటి వెంకటేశ్వర ప్రసాదును బోర్డు డైరెక్టర్ కొలుసు



లక్ష్మయ్య ప్రతిపాదించగా, గొరిపర్తి ధనలక్ష్మి ఆయన పేరును బలపర్చారు. అనంతరం ఎవ్వరూ పోటీ లేనందున ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు బొందలపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఏకగ్రీవంగా మూడోసారి ఎన్నికైనట్లు ప్రకటించారు. ఈ పదవిలో ఐదేళ్లపాటు కొనసాగుతారని ఎన్నికల అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి జెడ్పీటీసీ సభ్యులు మెడ బలిమి మల్లికార్జునరావు, మాజీ సి డి సి అధ్యక్షులు రావి నాగేశ్వరరావు, బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

రూ.35 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మాణం : గురుమూర్తి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

తోట్లవల్లూరు దళితవాడలో రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్ర కుమార్ నిధులు రూ.35 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సామాజిక భవన నిర్మాణ పనులను శనివారం రాష్ట్ర ఉపాధి హామీ మండలి మాజీ డైరెక్టర్, మాజీ ఎం. పి. పి. వీరంకి వెంకట గురుమూర్తి పరిశీలించారు. గ్రామంలో గతంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరటంతో, దానిస్థానంలో గురుమూర్తి చొరవచూపి ఎన్ టి ఆర్ కుమారుడు నందమూరి రామకష్ణ, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావు, పామర్రు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజాల సహకారంతో కనకమేడల రవీంద్ర కుమార్ రాజ్యసభ నిధులు రూ.35 లక్షలు మంజూరు చేయించారు. అనంతరం ఆయా నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా సామజిక భవన నిర్మాణ పనులను గురుమూర్తి పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నెక్కలపూడి మురళి, వల్లూరు రమేష్, రాంబాబు, సుదర్శన్, కుమార్, ఈడుపుగంటి చిన్నారి, చీలి నాని తటుకూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై అరాచకాలు అరికట్టాలి : టిడిపి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్నా అరాచకాలపై ధ్వజమెత్తాలని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు పిలుపునిచ్చారు. శనివారం మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతు వైసీపీ పాలనలో రోజు రోజుకు మహిళలపై హత్యాచారాలు పెరిగిపోతున్నాయ న్నారు. ప్రభుత్వ అక్రమాలను ఎదిరించే మహిళలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వ వైఫైల్యాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు తెలుగు మహిళలు ముందుకు రావాలన్నారు. ఇందుకోసం డిసెంబర్ మొదటి వారంలో జిల్లా స్థాయిలో కృష్ణాజిల్లా మహిళా భేరి సభను నిర్వహస్తున్నామన్నారు. పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర, ప్రధాన కార్యదర్శి మూల్పూరి కళ్యాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి పైడిపాముల కృష్ణ కుమారి, ఉపాధ్యక్షురాలు పంద్రాజు సుధారాణి పాల్గొన్నారు .



మాట్లాడుతున్న కొనకళ్ల నారాయణరావు

నిధుల్లేమితో విఎంసిలో కుంటుపడిన అభివృద్ధి

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక ఇబ్బందులతో కునారిల్లుతుంది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వందల కోట్ల నిధులు విడుదల కాక, వివిధ రూపాల్లో ప్రజలపై భారాలు మోపి వసూలు చేస్తున్న జనరల్ ఫండ్‌ను మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తూ ఖజానాను ఖాళీ చేయించే పనిలో అధికార పక్షం బిజీగా ఉంది. అధికార వైసిపిలో నెలకొన్న అనైక్యత, ఆధిపత్య పోరు వంటి కారణాలతో పెద్ద ఎత్తున నిధులను నగరపాలక సంస్థ రాబట్టుకోలేకపోతుంది. విఎంసి నిధులను వివిధ రూపాల్లో లాగేసుకునే పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుండటంతో రోజురోజుకు నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితి చితికిపోతోంది. ఫలితంగా నగరాభివృద్ధిపై తీవ్ర ప్రభావం పడుతోంది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ రూపాల్లో విజయవాడ నగరపాలకు సంస్థకు మంజూరు చేసిన రూ. 621 కోట్లు నిధులను విడుదల చేయకపోవడంపై అధికార వైసిపి ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తీసుకొచ్చే పరిస్థితి లేకుండా పోయింది. 14వ ఆర్థిక సంఘం నుంచి రూ.36 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.154 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. ఎపి గ్రాంట్ నిధుల నుంచి రూ.140 కోట్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ నిర్మాణం కోసం మొత్తం పోను మిగిలిన పనుల కోసం వ్యయం చేయాల్సిన రూ.289 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేయడం లేదు. జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం, 14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా నగరపాలక సంస్థ పరిధిలో చేయించిన వివిధ వర్క్సుకు బిల్లులు దీర్ఘకాలంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయనందున రూ.150 కోట్ల మేర జనరల్ ఫండ్స్ (విఎంసి నిధులు) నుంచి చెల్లించాల్సి రాగా, కాంట్రాక్టర్ల ఒత్తిడితో రూ.80 కోట్లు జనరల్ ఫండ్ నుంచే చెల్లింపులు చేయడం గమనార్హం. స్ట్రామ్ వాటర్ డ్రైన్స్ మిగిలిన వర్క్స్ కు



సంబంధించి నేటికీ ప్రభుత్వం వద్ద స్పష్టత లేకుండా పోయింది. డ్రైన్స్ వర్క్స్ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నుంచి విఎంసికి ఇప్పటి వరకు ఎటువంటి ఆదేశాలు రాలేదని అధికారులు వివరిస్తున్నారు. దీంతో ఆ నిధులు రాష్ట్ర ప్రభుత్వం వద్దనే ఉంచేసి, వేరే అవసరాలకు నిధులను మళ్లించిన పరిస్థితి ఉంది. మరో వైపున ఆస్తి పన్ను దగ్గర నుంచి డ్రైనేజి, మంచినీటి ఛార్జీలు, చెత్త పన్ను, ఖాళీ స్థలాల పన్ను, డిఎన్‌ఒ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తదితర రూపాల్లో భారీ ఎత్తున పెంచేసి, ప్రజల వద్ద నుంచి వందల కోట్లు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. వీధుల నుంచి డంపింగ్‌యార్డుకు చెత్త, చెదారం తరలించడానికి ప్రభుత్వం విఎంసికి మంజూరు చేసిన క్లాప్ ఆటోలకు అయిన ఖర్చును రాబట్టేందుకు చెత్త పన్ను డబ్బును మొత్తాన్ని ప్రతినెలా ప్రభుత్వం లాగేసుకుంటుంది. కొండ ప్రాంతాల్లో, మురికివాడల్లో, అలాగే ఇతర ప్రాంతాల్లో కూడా పాత మంచినీటి పైపులైన్లు దెబ్బతిని, ఎక్కడికక్కడ లీకేజీలవుతూ మంచినీరు కలుషితం అవుతున్నా పైపులైన్ మార్చే పరిస్థితి లేకుండా పోయింది. యుజిడి మ్యాన్‌హోల్స్ దెబ్బతిని, పొంగిపొర్లుతూ వీధులన్నీ దుర్గంధపూరితం అవుతున్నాయని, శానిటేషన్ అధ్వానంగా తయారయిందని గత నెల 31న జరిగిన కౌన్సిల్ సమావేశంలో పార్టీలకతీతంగా కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ పూర్తిగా దెబ్బతిన్నాయి. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల వద్ద నుంచి వచ్చిన



విన్నపాల ఆధారంగా వర్క్స్ చేయించాలని మూడు సర్కిల్స్ పరిధిలోని ప్రతి సచివాలయం పరిధిలో రూ.25 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు సకాలంలో ఇవ్వనందున ప్రతి సచివాలయం పరిధిలో చేపట్టాల్సిన వర్క్సను చేయడానికి ఏ ఒక్క కాంట్రాక్టర్ ముందుకు రావడంలేదు. కొద్ది రోజుల క్రింత కౌన్సిల్ హాలులో జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఇవే వర్క్సపై విఎంసి ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించినా, సదరు కాంట్రాక్టర్లు పనులు చేయడానికి సుముఖత చూపకపోవడం గమనార్హం. 2013-19 మధ్య కాలంలో రిటైర్డ్ అయిన 458 మంది ఉద్యోగులకు నేటికీ బిల్లులు తయారు చేయలేదు. 577 మందికి రూ.24.69 కోట్లు చెల్లించాల్సి ఉంది. అటు అభివృద్ధిలో కానీ, ఇటు సంక్షేమం అంశాల్లో నిధుల సమస్యతో నగరపాలకసంస్థ ధీనమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నా స్థానిక ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. నగర ప్రయోజనాలను విస్మరిస్తూ సొంత ప్రయోజనాల్లో అధికార వైసిపి సభ్యులు బిజీగా ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గోల్డెన్ ట్రీ ఎగ్జిబిషన్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: రానున్న శుభకార్యాలు, పండుగల సందర్భంగా మహిళల కోసం ప్రత్యేకంగా గోల్డెన్ ట్రీ బ్రైడల్ ఎగ్జిబిషన్ అండ్ సేల్‌ను ప్రారంభించినట్లు సంస్థ నిర్వాహకురాలు మంజు తెలిపారు.



నగరంలోని ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో ఎగ్జిబిషన్‌ను శనివారం ప్రారంభించినట్లు తెలిపారు. రెండు రోజుల పాటు ప్రదర్శన ఉదయం 10 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈప్రదర్శనలో డిజైనర్ వేర్, క్లాతింగ్ మెటీరియల్, చీరలు, ఫ్యాషన్ యాక్సెసరీస్, జ్యూయలరీ ఐటెమ్స్‌తో పాటు ఒక గ్రాము జ్యూయలరీ కూడా ఉంటాయని తెలిపారు. మహిళలు కోసం ప్రత్యేకంగా గోల్డెన్ ట్రీ సేల్‌ను ప్రారంభించామని ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మలబార్‌లో 'మైన్' డైమండ్ షో

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో 'మైన్' డైమండ్స్ షోని విజయవాడ షోరూంలో శనివారం ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విజయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జిప్రశాంతి పాల్గొన్నారు. 19వ తేదీ వరకు ఈ కార్యక్రమం ఉంటుందని షోరూం హెడ్ నిఖిల్ చంద్రన్ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర కీలకం

ప్రజాశక్తి-వన్‌టౌన్: పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర కీలకమని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజమెంట్ (ఎన్ఐడీఎం) శాస్త్రవేత్త డాక్టర్ ఐ.బాలు అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విభాగాల ఆధ్వర్యంలో 'యూత్ ఫర్ క్లాయిమెట్ ఆక్షాన్' అంశంపై వర్క్‌షాప్‌ను కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించారు.



బాలు మాట్లాడుతూ గడిచిన కొన్ని దశాబ్ధాలుగా వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. తద్వారా కరువు, అతివష్టి, అనావష్టి పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. వీటిని అధిగమించేందుకు యువత ముందుకు రావాలన్నారు. ఎన్ఐడీఎం నుంచి రంజన్‌కుమార్ మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణ దిశగా యువత తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీ. నారాయణరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత కావాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకున్నప్పుడే భూమిపై జీవరాశి మనుగడ ఉంటుందన్నారు. కార్యక్రమాన్ని ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ వి.శేషగిరిరావు నిర్వహించగా ఎన్ఐడీఎంకు చెందిన షేక్ నజీయా, వైస్ ప్రిన్సిపాల్స్ పీఎల్ రమేష్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు ఎన్.సాంబశివరావు, డీ.పవన్‌కుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: పేదల ఆకలి తీర్చటమే టిడిని ధ్యేయమని, టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా భోజనం అందిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తెలిపారు. శనివారం 55వ డివిజన్, నైజాం గేట్ వద్ద మొబైల్ అన్న క్యాంటిన్‌ను బుద్ధా వెంకన్న, నాగుల్‌మీరా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాదరబొయిన ఏడుకొండలు, కొట్టేటి హనుమంతరావు, పత్తి నాగేశ్వరరావు, తుపాకుల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌ఫోర్స్ పరీక్షల కోసం మెటీరియల్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అగ్నివీర్ వాయు స్కీమ్ కింద నిర్వహించే పరీక్షల కోసం వి సంస్థ ప్రత్యేకంగా ప్రిపరేటరీ కోర్సు మెటీరియల్‌ను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధి కె.సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్నివీర్ ఎయిర్‌ఫోర్సుకు సంబంధించి ఎక్స్, వై గ్రూప్ కోసం వి సంస్థ యాప్‌పై ప్రిపరేషన్ మెటీరియల్‌ను అందిస్తుందన్నారు. ప్రత్యేకంగా తీసుకువచ్చిన మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఐఎఎఫ్ ఉద్యోగ పరీక్షల కోసం కూడా మెటీరియల్‌ను అందిస్తున్నామని తెలిపారు. మెటీరియల్‌లో పాటు అకాడమికి ఎందిన అత్యుత్తమ టీచర్ల చేత ప్రత్యక్ష తరగతులు, మాక్ పరీక్షలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

ఆరోగ్య సేవా సంస్థ ప్రిస్టిన్ కేర్ విస్తరణ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: అగ్రగామి ఆరోగ్య సేవా సంస్థ ప్రిస్టిన్ కేర్ విస్తరణకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు సంస్థ సహ వ్యవస్థాపకులు హర్‌సిమర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023 చివరి నాటికి 300 ఆసుపత్రులు, 100 క్లినిక్‌లకు చేరుకోనున్నట్లు తెలిపారు. విస్తరణలో భాగంగా నెట్‌వర్క్ ఆసుపత్రులను 500కు, క్లినిక్‌లను 150కి పెంచనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం తమ సంస్థకు టైయర్ -1, టయర్ -2 నగరాలలో కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విజయవాడ, విశాఖ పట్నంతో పాటు దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించనున్నట్లు తెలియచేశారు. సాదారణ చికిత్సలతో పాటు, ఆప్తమాలజీ, ఇఎన్‌టి, యూరాలజీ, గైనకాలజీతో పాటు 12 శస్త్ర చికిత్స వతిభాగాలు, పనిచేస్తున్నాయని త్వరలో దంత వైద్య విభాగాల్లో కూడా సేవలను అందించనున్నట్లు తెలిపారు.



అరాచకాలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులా? : టిడిపి

ప్రజాశక్తి-వన్‌టౌన్: పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు చేసిన అక్రమాలపై ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం దారుణమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు విమర్శించారు. శనివారం టిడిపి పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయవాడ పశ్చిమంలో జరుగుతున్న గడపగడపకు కార్యక్రమంలో వెలంపల్లి అకృత్యాలు, అవినీతిపై ప్రశ్నించిన వారిపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ, కేసులు పెట్టడం దారుణమన్నారు. తమ్మిన పోతరాజు, మరుపిళ్ల చిట్టి, పోతిన చిన్నా వంటి మహామహులు ఎమ్మెల్యేలుగా సేవలు అందించిన పశ్చిమ నియోజకవర్గంలో ఊసరవెల్లి వెలంపల్లి అరాచక రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇంటి కోసం ప్రశ్నించిన రాళ్లపూడి సుజాత అనే మహిళపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారన్నారు. గతంలో కూడా రూ.1500 కోట్లు అవినీతిపై ప్రశ్నించిన యువకుడిపై కూడా ఇదే విధంగా వ్యవహరించారన్నారు. గత మూడున్నర ఏళ్ల కాలంలో పశ్చిమ నియోజకవర్గం అభివద్ధికి వెలంపల్లి చేసింది ఏమీ లేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు గణపా రాము, ఈగల సాంబశివరావు, రాజాగిరి అశోక్ పాల్గొన్నారు.

14న మధుమేహంపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ఈ నెల 14న సోమవారం నగరంలోని పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేసినట్లు వీజీఆర్ డయాబెటీస్ స్పెషాలిటీస్ హాస్పటల్ అధినేత డాక్టర్ కె.వేణుగోపాలరెడ్డి తెలిపారు. శనివారం మొగల్రాజపురంలోని వీజీఆర్ ఆసుపత్రిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీజీఆర్ డయాబెటీస్ ఎడ్యుకేషనల్ అండ్ అవెర్నస్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గడచిన రెండు దశాబ్దాలుగా మధుమేహ వ్యాధిపైన నిరంతరం పాఠశాల, కళాశాల విద్యార్థుల్లో అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటివరకు పది లక్షల మందికి అవగాహన కల్పించామని తెలిపారు. ఈ ఏడాది రెండు తెలుగు రాష్ట్రాల నుంచి దాదాపు 400 పాఠశాలలు నుండి 50 వేల మంది విద్యార్థులు మధుమేహ వ్యాధి నియంత్రణ, నివారణ, జీవనశైలిలో మార్పులు గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు. 14న సిద్ధార్థ ఆడిటోరియంలో జరగబోయే మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సుకు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సోమయాజులు, మంత్రులు ఆర్.కె.రోజా, విడుదల రజనీతో పాటు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, మాజీ జెడ్పీ ఛైర్‌పర్సన్ పాతూరి నాగభూషణం,



వైయస్సార్ హెల్త్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ శ్యాంప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వెల్లడించారు. మూడు వేల మంది విద్యార్థులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి విచ్చేస్తారని పేర్కొన్నారు. మధుమేహ వ్యాధి నియంత్రణ, నివారణపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ టి.జె.ప్రసన్నకుమార్, డాక్టర్ పి.రాజు, డాక్టర్ జె.ఎస్.ఎన్.ప్రసాద్, డాక్టర్ తనూజ, తదితరులు పాల్గొన్నారు.